# దేవేందర్ గొర్రెల కాపరి కథ



సాగునీటి శాఖలో కన్సల్టెంట్ల తీరుపై తేదేపా సభ్యుడు దేవందర్‌గౌడ్ చిన్న కథ చెప్పారు. "ఒక గొర్లకాపరి గొర్రెలు మేపుకుంటూ ఉంటే... ఆ దారిలో కారులో పోతున్న ఆయన ఆగి, అయ్యా నీకు ఎన్ని గొర్రెలు ఉన్నాయో చెప్పమంటారా? అని అడిగి... 225 ఉన్నాయని చెప్పాడు. ఆ తరవాత ఓ గొర్రెపిల్లను కారులో వేసుకున్నాడు. ఇలా ఎందకు చేశారని గొర్లకాపరి ప్రశ్నిస్తే- నీకు ఎన్ని గొర్రెలున్నాయో చెప్పాను కదా, అందుకే ఒకటి తీసుకున్నాను అన్నాడు. నిజానికి తన గొర్రెలు ఎన్నిఉన్నాయో కాపరికి తెలుసు. తన గొర్రెలు ఎన్ని ఉన్నాయో చెప్పాలని కారులో పోయే వ్యక్తిని గొర్రెల కాపరి అడగలేదు. కారులోని వ్యక్తే స్వచ్ఛందంగా చెప్పాడు. కానీ కారులో వేసుకుంది గొర్రెపిల్ల కాదు కుక్కపిల్ల అని గొర్రెల కాపరి చెప్పాడు" అని అనగానే సభలో నవ్వులు విరిశాయి. సాగునీటిశాఖలో కన్సల్టెంట్లు కూడా డబ్బులు దండుకోవడానికి తప్ప నాణ్యతను పర్యవేక్షించడం లేదన్నారు. వారికి ఉన్న ప్రమాణాలు ఏమిటో కూడా స్పష్టతలేదని చెప్పారు.